

# ఆడ్ ఇయర్ కల్

**ఐ.వి.ఎస్. అచ్యుతవల్లి**

పరుగు పరుగున ఇంటికి వచ్చింది పన్నెండేళ్ళ మధుర. పెరట్లో బావి దగ్గరకు పోయి కాళ్లు చేతులు ముఖం కడుక్కుని వంటింట్లోకి వచ్చింది. తల్లి పొయ్యిమీద బియ్యం కడిగి పడేసినట్లుంది. కూతుర్ని చూసి "పెందరాళే వచ్చేసావేం" అంది సావిత్రి.

"ఏంలేదు కానీ" దీర్ఘం తీసింది మధుర.

"ఇవ్వాళ స్లేట్ గ్రౌండ్‌కి వెళ్లలేదా!" అంది సావిత్రి. మధుర, దగ్గరగావున్న మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో, ఏడో తరగతి చదువుతోంది.

వెళ్లలేదు. అమ్మా నేనొకటి అడగనా' సందేహించింది మధుర.

"అడుగు" అంటూ చిన్న బాదం ఆకులో కారపు అటుకులు పెట్టి కూతురికి ఇచ్చింది సావిత్రి.

'రేపు మా క్లాసమ్మాయి 'రూబీ' పుట్టినరోజట! మా క్లాసులో మా డివిజన్ అమ్మాయిలందర్నీ భోజనాలకి పిలిచింది. నేను వెళ్ళనా!" అంది అటుకులు తింటూ మధుర.

"దానికేం వెళ్లు!" అంటూ గ్లాసుతో మంచినీళ్లు ముంచి ఇచ్చింది.

"అది కాదే! అందరూ మేము అది కొంటాం, ఇది కొంటాం అని చెప్తున్నారే! మరి నేనేమి కొనివ్వను!" అంది.

"రేపుదయం కదా! ఏదో వకటి ఇవ్వ వచ్చులే!" అంది సావిత్రి. మధుర గబగబా అటుకులు తినేసి మంచినీళ్ళు త్రాగి, చిన్న చాప పట్టుకుని వీధరుగుమీదకు వెళ్లింది. సావిత్రి వంట అయ్యేదాకా, మధుర అరుగుమీద కూర్చుని ఆ రోజు టీచర్లు చెప్పిన పాఠాలు చదువుకుంటూ కూర్చుంటుంది. మధుర పచ్చగా బొద్దుగా వుంటుంది. మధుర నాలుగేళ్ల పిల్లగా వుండగా సావిత్రి భర్తకి ఉద్యోగం

పోయింది. సావిత్రి భ ( పెద్దగా ఏమీ చదువుకోలేదు. ఫాక్టరీలో ఏదో చిన్న ఉద్యోగం చేసేవాడు. సా త్రికి చెప్పుకో దగ్గ బంధువులు దగ్గిరవాళ , ఎవరూలేరు. ఉద్యోగం పోయాక. రెం కు మూడేళ్ళు అక్కడ అక్కడా చిన్న న్న నౌకరీలు చేసీ ఇంట్లో వున్న చెంబు ా, గిన్నెలూ అమ్ముకుని గడిపారు. ఇ వేరే విధం తెలియకపోయేసరికి సావిత్రి ఒక ఉత్తరం వ్రాసిపెట్టి వెళ్లిపోయేడు. విత్రి రెండు మూడు రోజులు ఏం చేయ లో తోచక వస్తులతో ఇంట్లోనే పడి ంది. తర్వాత్తర్వాత మనసు దిట్టం చేస కుని ఇరుగూ పొరుగూ ఇళ్లల్లో ఏదన్నా పనివుంటే చేసుకుంటూ వాళ్లిచ్చే అ పావలాతో గడుపుకోసాగింది. సావి వుంటోన్న ఇల్లు చాలా పాతకాలపు పె కుటిల్లు! ఆ ఇంటి యజమాని ఎక్కడో ఉత్తరాదిన పెద్ద పదవుల్లో వున్నాడుట. తాతలనాటి ఆ చిన్న పెంకుటింటిని సా త్రి భర్తకి వుంచటానికి ఇచ్చేడు. ఆ య మాని కొడుకులూ, కోడళ్ళూ అప్పుడప డు సావిత్రి వున్నవూరుకి వస్తోండేవాళ్లు. ల్లా ఒకసారి వచ్చినప్పుడు సావిత్రి పరిస్థి ని చూసేరు. వాళ్ళ దూరపు చుట్టాల ఇ ట్లో వంట మనిషి కావాలని ఆ పనిచేస్తే కొంత ఆదాయము వస్తుందని, సా తికి నచ్చ చెప్పేరు. ఇంక సావిత్రి తన పద్ధకులాన్ని ఆత్మాభిమానాన్ని వదిలి, వం పనికి వెళ్ళ సాగింది. సావిత్రి భోజనం క నెలకి ముప్పయి రూపాయలు ఇ రు. దాని తోనూ, పెరట్లో కూరలపాదు ా, అరటి చెట్లూ, కొబ్బరిచెట్లవల్లా కొం ం కొంచెం సంపాదించుకునీ 'మధుర'ని పెంచుకు వస్తూంది. సావిత్రి వుదయమే 'మధుర'కి అన్నం వండిపెట్టి, ఏడుగంట కల్లా తను పనిచేసే చోటకి వె ళుంది. వా ఉదయం వంటా, మధ్యాహ్నం కాఫీ, ఫలహారాలూ చేసి, సాయంకాలం అం దింటికల్లా సాయంకాలం వంటపనికూడా ముగించుకుని ఇంటికి వచ్చేస్తుంది. త్రిళ్లు ఆ ఇంటివాళ్లు వడ్డించుకుని భోజ ాలు చేసేస్తారు.

స విత్రి అన్నంవండి వి స్తట్లో వడ్డించి, ''ాావే అమ్మాయ్!'' అంది. అప్పుడు మధుర చదువు కట్టిపెట్టి చాప చుట్టిపెట్టి లోపలి కి వచ్చింది.

''మ్మా! రేపేం కట్టుకోనా!'' అంది అన్నం కలుపుతూ. మధురకి వున్నవి రెండే ండు లంగాలు, జాకెట్లూ. ఇంకో రెండు మూడుజతల బట్టలున్నాయి కాని, అవి ప వెలిసిపోయినవి పొట్టివి. ఇంట్లో కట్టుకు టూంటుంది.

'' ్కూల్‌కి వేసుకునే బట్టలు వేసుకో! ఫరవా ేదు'' అంది సావిత్రి.

''ారి నేనేమి కొనననే అమ్మా రూబీకి ' అంది.

'' నేనేదో ఒకటిస్తానుగా!'' అంది సావిత్రి మధుర ఆనందంగా నిద్రపోయింది. తెల్లవారి లేస్తూనే సావిత్రి మధుర లంగా ాకెట్టు శుభ్రంగా ఉతికి ఆరవేసి చెంబుల నిప్పులు పోసి ఇస్త్రీ చేసి ఇచ్చిం పెరట్లోని గులాబీలు, చామంతులూ, పక్కని గుత్తిలా కట్టి, ''ఇదివ్వు మీ స్నే ాతురాలికి'' అంది సావిత్రి. మధుర ాగ్రత్తగా ఆ పూలగుత్తిని పట్టుకుని 'రు ' ఇంటికి వెళ్ళింది. రుబీ అసలు పేరు 'ర ఖామణి.' ఆ పిల్ల తండ్రి రిటయిర్డ్ ఫ రెస్ట్ ఆఫీసర్. ఆరుగురు మగ పిల్లల్లో క్క ఆడపిల్ల 'రుబీ.' అందుచేత ఆ పిల్లకి ఇంట్లో చాలా 'గారం' జరుగుతుంది. 'రుబీ'కూడా చాలా అందమయిన చురుకైన పిల్ల! పన్నెండుగంట లయ్యేసరికి మ ర క్లాసమ్మాయి లంతా 'రుబీ' ఇంటికి ోగయ్యేరు. సేమ్యాపాయిసం, బొబ్బట్లు, పులిహోర, బంగాళాదుంపకూర, కొబ్బరి, పెరుగు పచ్చడీతో పిల్లలందరికీ భోజనాలు పెట్టేరు. వచ్చేప్పుడు ఒక్కొక్కరికి కొక్క యాపిల్‌పండు ఇచ్చేరు. మధుర 'గౌకరకం' బట్టలు వేసుకున్నా పచ్చగా ంగా పెద్దపెద్ద కళ్ళతో చూట్టానికి ముద్దగా కనపడటంతో 'రుబీ' తల్లి తండ్రులు మధురని పలకరించేరు. ''యెవరమ్మాయి నీవు!'' అని.

''వెంకట్రావుగారి అమ్మాయివి నేను'' అంది మధుర. తండ్రి గురించిన జ్ఞాపకాలు ఆ పిల్లబుర్రలో అట్టే లేకపోయినా, చటుక్కున ఎవరయినా ఎవరమ్మాయివి అనగానే వెంకట్రావుగారి అమ్మాయినే అనేస్తుంది.

''ఏం చేస్తూంటారు మీనాన్నగారు?'' అన్నారు రు తండ్రి.

''ఫాక్టరీలో పనిచేసే వారుట! ఇప్పుడు ఇంకో వుద్యోగం గురించి వుత్తరాదికి వెళ్ళారు'' ఎప్పుడూ ఒక వుత్తరమన్నా వ్రాయని తండ్రి గురించి, అల్లానే చెబుతుంది మధుర. అది సావిత్రి నేర్పిన పాఠమే మధురకి! ''అల్లాగా!'' అన్నారు రుబీ తండ్రి. రుబీకి క్లాసుపిల్లలంతా, స్టీలు గ్లాసులు, కప్పులూ, ప్లేట్లూ, బహుమతిగా ఇచ్చారు. మధుర భోజనం ముగించుకొని ఇంటికి వచ్చేసరికి రెండుగంట లయ్యింది. తల్లి సాయంకాలం అయిదు దాటితేనేకాని రాదని తెలుసును మధురకి, కాస్సేపు ఆ అరుగుమీంచి ఈ అరుగుమీదకీ, ఈ అరుగు మీంచి ఆ అరుగుమీదకీ గెంతుతూ ఆడుకొంది. చివరకి అలసిపోయి ఆ అరుగు మీదే ఒక వారగా ముడుచుకొని పడుకుంది. నిద్రపట్టేసింది. సావిత్రి ఆరు గంటలకి వచ్చింది. కూతుర్ని అలా చూసేసరికి చెప్పలేని దుఃఖం వచ్చింది. తలుపు తాళంతీసి కూతుర్ని లేపింది.

''అమ్మా ఇంతాలస్యం అయిందేం!'' అంది మధుర.


''పని తెమలలేదు. వాళ్ళింటికి చుట్టాలు వొచ్చేరు!'' తల్లివంట చేస్తుంటే దగ్గర కూర్చుంది మధుర.

''అమ్మా రుబీకి మంచి పట్టుపరికిణీ జాకెట్టూ కుట్టించారే! మాక్లాసు అమ్మాయిలంతా స్టీలుగ్లాసులు కప్పులు, అగ్గరొత్తుల స్టాండులు ప్రజంటేషన్స్‌గా ఇచ్చారే చాలా బహుమతులు వచ్చాయి'' అంది కళ్లు మెరుస్తూండగా.

''భోజనాలకి వెళ్లేటప్పుడు వుత్త లతో వెళ్ళగూడదుగా మరి!'' అంది సా

''అమ్మా! నేను పక్కటి అం

G. PUNDARIKAKSH



అంది గోముగా.

"అడుగు!"

"నాకూ పుట్టినరోజు వస్తుందిగా! నేనూ మాక్లాసుమేట్లు అందర్ని భోజనాలకి పిలవనా!"

"భోజనాలు పెట్టలేం. సాయంకాలం టీ పార్టీకి పిలు. ఏదన్నా టిఫిన్ చేస్తాను. సరదాగా అందరూ కూర్చుని తిందురు గాని."

"తప్పకుండా పిలుస్తానే! ఏమే అమ్మా!" అంది మధుర.

"తప్పకుండా పిలు! పిచ్చిపిల్లా దాని కెందుకూ సందేహం" అంది సావిత్రి. మధురని సంతోషపెట్టడానికి అల్లా అంది కాని మనసులో గుణింతాలు గుణించుకుంటోంది సావిత్రి. మధురపుట్టిన రోజు ఇంకా రెండు నెలలుంది. ఈలోగా జాగ్రత్తగా పొదుపుచేయాలి. ఎంతో జాగ్రత్తగా, తను వంటచేసే వాళ్ళింటి దగ్గిర్నించి, పచ్చళ్ళూ కూరలూ వాళ్ళని అడిగి తెచ్చుకుంటూ ఒక ఇరవై రూపాయలు మిగల్చ కలిగింది సావిత్రి. పదిరూపాయలు పెట్టి చవకరకం సిల్కు గుడ్డకొని మధురకి లంగాజాకెట్టూ కుట్టించింది. ఆ లంగా జాకెట్టూ చూసి మురిసిపోయింది మధుర. మర్నాడు స్కూల్లో క్లాసుమేట్లందరితోనూ "నా పుట్టినరోజు వస్తోంది. మా అమ్మ సిల్కు లంగాజాకెట్టూ కుట్టించింది." అని చెప్పింది. అందరూ నిజమేనా అంటే నిజమేనా అంటూ చుట్టూ చేరారు. రుబీ పక్క పిల్ల చెవిలో "దానిమొహం అదేం సిల్కు పరికిణీ కుట్టించుకుంటుంది! వాళ్లు చాలా బీదవాళ్లు. వాళ్లమ్మ మా చిన్నాన్న తోటల్లుడి ఇంట్లో వంట చేస్తుందిట!" అని గుసగుసలాడింది. ఆపిల్లపేరు గిరిజ. వాళ్ళు మధ్యతరగతి కుటుంబీకులే!

తల్లి వంటపని చేసినంత మాత్రాన పిల్లకి సిల్కు పరికిణీ కట్టుకునే హక్కు ఎందుకు వుండకూడదో, ఆ పిల్ల వూహకి అందలేదు. అందుకనే "ఏమో! వాళ్లమ్మ కుట్టిస్తానందేమో!" అంది. ఆ పిల్ల అల్లా అనడంతో రుబీకి వళ్ళుమండింది. ఛీఛీ వంటలక్క కూతురు కూడా తమతో సమానంగా సిల్కు పరికిణి కుట్టించుకోవడమా! రుబీకి తమ అభిజాత్యాన్ని ఎవరో సవాల్ చేస్తోన్నట్లు అన్పించింది. మధుర రోజూ ఒకసారి తన సిల్కు పరికిణీతీసి చూసుకుంటూ వుండేది. "అమ్మా అమ్మా! ఒక్కసారి కట్టుకుని స్కూలుకి వెళ్లనా!" అనేది.

"ఇంకెంత! వారం రోజులేగా నీ పుట్టిన రోజువుంటా! ఆ వేళనించీ నువ్వు మానేసు కుందువుగానీ! అందాకా దాచుకో!" అనేది సావిత్రి. మధురకి కాస్త ఖాళీగావుంటే చాల్ను. ఆ సిల్కు పరికిణీనే చూస్తూ కూర్చునేది. మధురసరదా చూస్తూంటే సావిత్రికి చెప్పలేని జాలివేసేది. ఏడెనిమిదేళ్ల బట్టీ మధుర తల్లిని అవి కావాలనీ ఇవి కావాలనీ వేధించి ఎరుగదు. తల్లి పెట్టిందేదో తినేది. ఇచ్చిన బట్టలేవో కట్టుకునేది. ఇప్పుడిప్పుడే తల్లిని ఏదన్నా అడుగుతూవస్తోంది. మామూలు రోజు వారీగా చేసుకొనే ఖర్చులే ఎంత కష్టంగా వున్నా చేసుకోలేకపోతూంటే ఇంక చిన్న పిల్లల సరదాలు తాను ఏమి తీర్చగలదు! సావిత్రి కేవలం వంటపనే కాక ఇరుగు పొరుగూ ఇళ్లల్లో పప్పులు బాగుచేసీ, అప్పడాలు వత్తిపెట్టీ, నాలుగు డబ్బులు సంపాదించేది. అవిపెట్టి మధురకి పుస్తకాలూ, పెన్నూ, పిన్నూ, రిబ్బన్లు మొదలయినవి కొంటూవుండేది. ఒకసారి అన్నం తింటూ, "అమ్మా మనకి ఆవకాయి ఎప్పుడూ పెట్టవేం?" అంది మధుర.

"మనం ఇద్దరమే కదా! ఎప్పుడు కావల్సివస్తే ఒక కాయతో అప్పుడే కొంచెం కొంచెం చేసుకోవచ్చును. చాలా మందివున్న ఇళ్లల్లో అయితే సంవత్సరానికి సరిపడా పెట్టుకుంటారు" అంది.

"గిరిజ వాళ్ళింట్లో ెద్ద పెద్ద ఊర గాయ జాడీలున్నాయి." ంది మధుర.

"వాళ్ళింట్లో చాలామం వున్నారు కదా మరి!" అంది సావిత్రి. అ డప్పుడు తను వంట పనిచేసే ఇంట్లోంచి కొంచెం ఆవ కాయ, కొంచెం మాగా , నిమ్మకాయ మొదలయిన వూరగాయలు ఆ ఇంటివాళ్లని అడిగి తెస్తూండేది. సా త్రి వంటచేసే ఇంటివాళ్లు కూడా చాల మంచివాళ్లు. పండగలకీ పబ్బాలకీ ేసున్నా పిండి వంటలుచేస్తే, మధురకి ట్టుకువెళ్ళమని కొంచెం ఇచ్చేవారు. వాళ్ల పిల్లలవి ఆట్టే. చిరగనిగౌన్లు, లంగాలు ధురకి ఇచ్చే వాళ్లు. సావిత్రికి కూతుర్ని ురించి బెంగ పట్టుకుంది. ఇన్నాళ్ళూ యితే మధుర తన చేతిలోవి పిచ్చిపిల్ల. ఇకముందు ఆ పిల్ల వయసుతోపాటు మన కూడా ఎదుగు తుంది. నాగరికప్రపంచం ో తిరుగు తూన్న కొద్దీ బోలెడు స ేదాలు పుట్టుకు వస్తాయి. అవి అన్నీ తన ్గ తీరతాయా! బీదతనాన్ని అసహ్యం కున్నంత మాత్రాన్న అది తమని వదిలిపోతుందా! పిల్లలకి బీదతనంమీద అ హనం కలగ కూడదు. బీదతనంవల్ల పి ల మనస్సుకి సుశిక్షణ, ఏకాగ్రత, శ్ర జీవనం అల వాటు అవ్వాలి. ఒక రూ ాయి కష్టపడి సంపాదించ కలిగినప్పుడే ఆ రూపాయిని ఖర్చుపెట్టుకునే అర్హత కలుగుతుంది. ఇదంతా ఇప్పట్నించే మధ ర మనస్సుకి నాటాలి. అనుకుంది సావి .

రేపు పుట్టిన రోజనగా, ఆ రోజు తాను మధ్యాహ్నం వంటపనికి రా ేనని చెప్పింది సావిత్రి. మధుర తన క్లా ు అమ్మాయి లందరినీ మర్నాడు సాయ కాలం నాలు గింటికి తమ ఇంటికి ార్టీకి రమ్మని చెప్పింది. రుబీ,వనజ అనే అమ్మాయితో.

"ఎందుకోయి! ఇది త పుట్టినరోజుకి పార్టీ ఇస్తానంటోంది?" అ ది.

"సరదాకి పిలుస్తోంది. వాళ్ళమ్మగారు పిలవమన్నారు కాబోలు" ంది వనజ.

"ఇదివరకు రాలేదా పుట్టినరోజు! ఎప్పుడూ లేనిది ఇప్పుడు ఎందుకు పిలు స్తోంద ి తెలుసా మీకు!"

"నువ్వు పిలిచావని తనూ పిలుస్తోం దేమో."

"మా అమ్మగారు నా కెప్పుడూ పుట్టిన రోజు చేస్తారు. మా అమ్మగారే నన్ను మా స్నేహితురాళ్లందర్ని పిలుచుకోమని చెప్తా ." అంది గర్వంగా.

"ఒకవేళ మధురకి తనకి కూడా పుట్టిన రోజు వేడుకగా చేసుకోవాలనివుందేమో!" అంది వనజ.

"అదేం కాదు. వాళ్ళు బాగా లేనివాళ్లు కాదూ పుట్టినరోజు పార్టీఅంటే అందరం ప్రజంటేషన్స్ తెస్తాము కదా అని పిలిచి వుంటుంది." అంది రుబీ. ఆ పిల్ల కెందు ో మధుర తనలాగా పుట్టినరోజు చేసుకో వటం నచ్చలేదు. అందుకే కచ్చగా అల్లా అనేసింది. వనజప్రాణం చివుక్కు మని "మరి నువ్వూ అందుకే పిలిచా వేమిటి ్యే." అంది.

"ఛ! మాకేంఖర్మ! నాకు వచ్చిన ప్రజంటేషన్స్ అన్నీ మా పిన్నిగారమ్మా యికిచ్చేశాను" అంది గర్వంగా.

"ెకోసం నువ్వు గుర్తుంచుకొంటావు కదా! మనక్లాసు అమ్మాయిలు ఇచ్చారు కాని, నువ్వు దానంచేస్తావని తెలుసుంటే అసలు ఇవ్వకపోదురు!" అంది వనజ.

మ ుర పుట్టినరోజునాడు తలంటి నీళ్లు పోసు ంది. పొడుగాటి జుట్టుని రెండు పాయ గా, తీసి సగానికి మడిచి కొత్త రిబ్బన్లు కట్టింది సావిత్రి. నెల్లాళ్ళుగా ప్రతి క్షణం చూసుకుంటూన్న కొత్తసిల్కు పరి కిణీ ొకెట్టూ కట్టుకుంది. పెరట్లో ఉన్న పూలన్నీ కోసి చిన్నచిన్న చెండ్లలాకట్టింది. దేము పటంముందు దీపారాధనచేసి శ్రద్ధగా పూజ సింది. సావిత్రి నాలుగింటికల్లా టీ మి పకాయల బజ్జీలు గోధుమహల్వా అరటి ళ్లూ కిళ్ళీలు తయారుచేసింది. క్లాసు పిల్లలం దరూ వొచ్చారు. బజ్జీలు, హల్వా తిన్నా . కిళ్ళీ అరటిపండూ తీసుకున్నారు. అంద ా చిన్నచిన్న ప్లాస్టిక్ సబ్బు పెట్టె , గ్లాసులూ, పూసలదండలూ, చెంపపిన్నులూ, ప్రజంటేషన్స్‌గా తెచ్చారు. రుబీ మటుకు తనపుట్టినరోజుకి వచ్చినస్టీలు సామాన్లలో ఒకచిన్న అగరువత్తులు పెట్టు కునే స్టాండు తెచ్చి ఇచ్చింది. సాయం కాలం చీకటిపడేదాకా పెరట్లో ఆడుకొని మధురకి థాంక్స్‌చెప్పి ఇళ్ళకి వెళ్ళిపో యారు. అందరూ వెళ్ళాక మధుర తల్లి దగ్గరకి వచ్చింది. తల్లిని చూస్తూంటే మధురకి ఎంతో సిగ్గువేసింది. మధుర చిన్నపిల్ల అయినా, తామిద్దరి జీవనంకోసం సావిత్రి ఎంత శ్రమపడుతున్నదీ తెలుసుకో లేనిదికాదు. ఇవ్వాలిటి పార్టీకోసం, తన బట్టలకోసం రెండునెలల క్రితంనుంచీ ఎంతో పొదుపుగా గడుపుకు వస్తేకాని ఇవ్వాళ ఇరవయిమంది పిల్లలకి 'టీపార్టీ' ఇవ్వటానికి కుదిరింది కాదు. రెండునెలల నించీ ఇరవయి రూపాయిలు, పాతిక రూపాయలుగా కూడపెట్టి కూడపెట్టి ఇవ్వాళ అంతా ఖర్చుపెట్టేసుకొన్నారు. ఈపార్టీ ఇయ్యకపోతే, తల్లికి రెండు చీర లన్నా వచ్చును.

"అమ్మా! నేను అనవసరంగా వీళ్ళం దర్ని పిలిచాను. ఇంతా చూస్తే వీళ్ళన్ని ప్లాస్టిక్ సామాన్లే బహుమతిగా ఇచ్చారు రుబీకయితే అందరూ స్టీలువి కొన్నారు. మనం బీదవాళ్ళం కదా! అందుకని మన కిచ్చే బహుమతులుకూడా చౌకరకంవే ఇస్తున్నారు. చూసేవా? వీళ్లు నాకుకూడా రుబీలానే స్టీలు గ్లాసులూ, పళ్ళేలూ, ఇస్తా రనుకున్నాను. వెధవ చెంపపిన్నులూ, పూసలదండలూ ఎవళ్ళకి కావాలి?" అంది మధుర ఉక్రోషంగా. సావిత్రి మధురని దగ్గరగా తీసుకుని గుండెలకి హత్తుకుని చెంపలమీద ముద్దుపెట్టుకుంటూ "వెర్రి మధూ! నువ్వు సరదాగా, నీఈడు పిల్ల లతో గడుపుతావని పిలవమన్నాను. అంతే కాని వాళ్ళబహుమతుల కోసమా! ఒకవేళ వాళ్ళన్నీ స్టీలుసామాన్లు ఇచ్చినా మన ఇంట్లో ఎక్కడ పెట్టుకుంటాం? నువ్వు స్కూలుకి పోతావు. నేను వంటకి వెళ్ళి పోతాను. చిన్నసరదా కదా అని అది తీర్చ

టావికి సాయపడ్డాను నీకు మటుకు మన పరిస్థితి తెలీదా!'' అంది. అల్లా తల్లి సముదాయించినా. మధుర! బెంగ తప్పలేదు. 'రుబీ' గొప్పింటి పిల్ల కనుక వాళ్ళకి మంచి ప్రజంటేషన్స్ ఇవ్వాలన్న ఆలోచన అంత తేలిగ్గా వదిలించుకోలేపోయింది మధుర. అంతేకాదు. తనకి తాహతులేకుండా, డబ్బు కానీకికానీ గొప్పుని కూడబెట్టి కుట్టించిన ఆ సిల్కు…కిణీ జాకెట్టూ కట్టుకుందుకుకూడా మనసొప్పేది కాదు.

"పొట్టి అయిపోతుంది. రోజూమాపేసుకో!'' అనేది సావిత్రి. అయినా ఆ లంగా జాకెట్టూ వాడేసుకోబుద్ధయ్యేది కాదు మధురకి. ''పిచ్చిపిల్ల ఎంత ఆపేక్షో! ఆ లంగా జాకెట్టు అస్సలు వాడుకోవటంలేదు' అనుకొనేది సావిత్రి మధురకి వనజ రుబీ అన్న మాటలు చెప్పింది. దాంతో మధురకి ఇంకా సిగ్గు ఎక్కువయిపోయింది. డబ్బులేక, తండ్రి పెద్దపొజిషన్‌లో లేకపోతే ఇంక ఆడపిల్లలకి ఏమీ సరదాలు ఉండకూడదా? చిన్నపిల్లల సరదాల చాటునకూడా స్వార్థం ఉంటుందా! అసలు వీళ్ళందర్నీ పిండివంటలతో మేపేబదులు ఆడబ్బుతో తానే బోలెడు బహుమతులు కొనుక్కోవచ్చును అనుకుంది మధుర. రోజులు ఉన్నవాళ్ళకి ఘనంగా, లేనివాళ్ళకి భారంగా దొర్లిపోయాయి. మధుర బి.ఎ. ప్యాసయింది. అందంగా, హుందాగా, వినయంగా, ఉండే మధుర చాలామంది యువకులను ఆకర్షించింది. కాని సావిత్రి వెనకాలం కంటికిరెప్పలా కాచింది కనుక ఒకపెద్ద బిజినెస్ ఫర్మ్‌కి ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తూన్న మూర్తికి భార్యగా కాగలిగింది. మూర్తి తల్లిదండ్రుల ఒక్కడే కొడుకు. వెయ్యి రూపాయల జీతంకాక కొత్త ఆస్తిపాస్తులుకూడా ఉన్నాయి. కొడుక్కి నచ్చిన పిల్ల కనుక కోడల్ని అప్యాయంగానే చూసేవారు మూర్తి తల్లిదండ్రులు. ఎన్నోసార్లు అయినా సావిత్రిని తమతోపాటు ఉండమన్నా ఉండలేదు సావిత్రి. ''నాచేతుల్లో బలం ఉండగా నన్ను నేను పోషించుకుంటాను. లేనినాడు మీఇంటికే రాకతప్పదుగా నాయనా!'' అంది సావిత్రి. దానితో ఆమెని ఎక్కువ బలవంతం చేయలేదు మధుర అత్తవారు.

''రేపు నా పుట్టినరోజండీ!'' అంది మూర్తితో మధుర.

''అల్లాగా! ఏం చేయాలంటావ్!'' అన్నాడు.

''ఏమీలేదు. మా ఫ్రెండ్సందర్నీ పిలిచి చిన్న గెట్టుగెదర్ అరేంజ్ చేద్దామనిఉంది'' అంది మధుర.

''ఓ. కే! దేవిగారు ఏంచేస్తే వద్దనగలం!'' అన్నాడు మూర్తి.

''సాయంకాలం మీ కారు ఓ సారి పంపించండి!'' అంది మధుర. కారులో ఘనంగా దిగిన మధురకి 'రుబీ' ఇంట్లో ఘనస్వాగతం లభించింది. రుబీకి ఇంకా పెళ్ళి కాలేదు. ఎం. ఏ. చదువుతూంది.

''హాయ్ మధూ! ఇల్లా వచ్చేవే!'' అంటూ అర్భాటంగా ఎదురేగి లోపలికి తీసుకువచ్చింది.


''ఎల్లాగుంది రావుగారిల్లు!'' అంది సోఫాలో కూర్చుంటూ రుబీ. రావుగారు మూర్తి తండ్రి. రుబీకి దూరపు చుట్టాలు వాళ్ళు.

''చాలా బాగుంది. అత్తవారిల్లు కదా!'' అంది మధుర.

''నువ్వేమిటి ఇంకా పెళ్ళి ప్రయత్నాలు చేయటం లేదా!'' అంది మళ్ళీ.

''ఓహ్! అప్పుడే పెళ్ళేమిటి! ఎం. ఏ. అయినాక పి. హెచ్. డి. చేద్దామనుకుంటున్నాను'' అంది. ఫ్రిజ్‌లో వుంచిన యాపిల్ జ్యూస్ ఇచ్చింది. ''రేపు నా పుట్టినరోజు సాయంత్రం చిన్నపార్టీ వుంది. తప్పకుండా రా!'' అంది మధుర.

''ఓహ్! తప్పకుండా వస్తాను. ఈ మధ్య మనం కలుసుకుని చాలా రోజులయింది. నువ్వుకూడా చాలా రోజులకి పుట్టినరోజు చేసుకుంటున్నావు'' అంది రుబీ. మధుర పూర్వపు తన క్లాసుమేట్లందర్నీ పిలిచింది. మధుర మళ్ళీ పుట్టినరోజు పార్టీ ఇస్తోందనటం, స్నేహితురాళ్ళందరికీ ఆశ్చర్యంగా కన్పించింది. మధుర ఈ పదేళ్ళల్లో మళ్ళీ పుట్టిన రోజంటూ ఎవర్నీ పిలవలేదు. అంచేత అందరూ సరదాగా మంచిమంచి బహుమతులు కొని, పార్టీకి వచ్చేరు. పదేళ్ళక్రితం అందరూ చిన్నపిల్లలు. తల్లితండ్రులచాటు వాళ్ళు. స్నేహితురాలి కేదన్నా ఇవ్వాలంటే తల్లి ఏది కొనిస్తే అదే ఇవ్వవలసి వొచ్చేది. తల్లితండ్రులు, పెద్దపెద్ద ఆఫీసర్ల పిల్లలకయితే కాస్ట్లీ ప్రజంటేషన్స్ కొనిచ్చేవారు. మామూలు పిల్లల కయితే ఒకటో రెండో రూపాయలుపెట్టి చౌకరకం ప్రజంటేషన్స్ కొనిచ్చేవారు. ఇప్పుడు ఆ పిల్లలంతా పెద్దవాళ్ళయ్యారు. కొంతమంది పెళ్ళిళ్ళు చేసుకుని గృహిణులయ్యారు. కొంతమంది ఉద్యోగినులయ్యారు. అంచేత ప్రతి ఒక్కరూ, పాతిక రూపాయలకు తక్కువకాని బహుమతి కొనితెచ్చారు మధురకి. స్నేహితురాళ్ళందర్నీ భర్తకీ అత్తగారికీ,మామగారికీ పరిచయం చేసింది. నాలుగయిదురకాల స్వీట్లూ, హాట్లూ, గోల్డ్



స్నాక్స్, చక్కెరకేళీ పళ్ళు... పార్టీ చాలా గ్రాండుగా వుందని అంటూ మెచ్చుకున్నారు. సరదాగా కాస్సేపు కేరమ్స్, పేక ఆడుకున్నారు, పాటలు పాడుకున్నారు. జోక్సు వేసుకున్నారు. ఇంక వెళ్లటానికి లేచారు. అందరికీ బొట్టు పెట్టి తాంబూలం ఇచ్చింది మధుర. ఎవర తెచ్చిన బహుమతి వాళ్లకే తిరిగి ఇచ్చేసింది మధుర. అందరూ. "ఇదేమిటోయ్ మేము సరదా పడి తెచ్చిన కానుకని రిటర్న్ చేసేస్తున్నావ్! మేము ఎంతో సంతోషంగా తెచ్చాం!" అన్నారు.

"ఎందుకే అమ్మాయ్ అవన్నీ ఇచ్చేసావ్! వాళ్లు చిన్నబుచ్చుకున్నారు చూడు!" అన్నారు అత్తగారూ,మామగారూ. అందరూ వెండి కుంకుమభరిణలు … లు కూజాలూ, గంధపు గిన్నెలూ తెచ్చారు మధుర ఒక్క క్షణం ఆలోచించింది.

"ఒకనిమిషం మీరంతా కూర్చోండి" అంటూ లోపలికి వెళ్ళింది తన చిన్నప్పటి సిల్కు పరికిణీ, జాకెట్టూ తెచ్చింది.

"ఇది మీకు ఎవరికైనా జ్ఞాపకం వుందా" అంది.

"ఓసి నీ ఇల్లు బంగారం కానూ! ఈ లంగా ఇంకా ఎంత కొత్తగా అట్టేపెట్టేవే! నీ చిన్నప్పుడు ఒకసారి పుట్టినరోజుకి మీ అమ్మగారు కుట్టించేరు కదూ! జ్ఞాపకం లేకేం?" అంది గిరిజ.

"అవును. అంతకుముందు రుబీ పుట్టిన రోజుకి మనమంతా వెళ్ళాం. అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేసాం. నాకుకూడా నా పుట్టిన రోజుకూడా మిమ్మల్నందర్ని పిలిచి, అల్లా సరదాగా గడపాలనిపించింది. వ అమ్మగార్ని అడగటమే తడవుగా అల్లాగే చేద్దాం అంది. మా అమ్మగారు ఎంతో కష్టపడి డబ్బు కూడబెట్టి, నాకీ సిల్కు పరికిణీ జాకెట్టూ కుట్టించారు. ఆరోజు వంచి ఫలహారాలు చేశారు. మిమ్మల్నందర్నీ పిలిచాను. మీరు వొచ్చేరు. అనుకున్నట్లుగా సరదాగా గడిచింది. కాని ఆ మర్నాడు మనస్కూల్లో అనుకున్న మాటలు వింటే నాకెంతో కష్టమనిపించింది. మేము పేదవాళ్ళం కనుక పుట్టినరోజు అంటే నాలుగు బహుమతులు పోగుపడతాయి కదా అని పిలిచానని అందరూ అనుకుంటూంటే నాకు ప్రాణం చివుక్కుమనిపించింది. ఎంతో సరదాగా రెండు నెలలనించీ కలలు కంటూవచ్చిన మంచి రోజుకి తోటిపిల్లలు ఇచ్చిన నిర్వచనము వింటే ఎంతో బాధా, సిగ్గూ వేసింది. అనవసరపు ఆడంబరానికి వెనకాసలా లేని వాళ్లు పోగూడదని నాకప్పుడే తెలిసింది. అందుకనే ఆ సంఘటన మర్చిపోకుండా వుండాలని, ఆ లంగా జాకెట్టూ అల్లా దాచాను. మా బీదతనంలో నేను చేసిన తప్పుపనికి సింబల్ ఈ లంగా జాకెట్టూ! సరదాగా నలుగురు స్నేహితులతో కలిసి కబుర్లు చెప్పుకుందుకు ఒక అవకాశంగ ఇల్లాంటి పార్టీలు అనుకోవాలికాని మీ ప్రేమాభిమానాలు బహూమతుల రూపంలో ప్రదర్శించాలనికాదు" అంది మధుర.

"బలేదానివే చిన్నప్పుడు చిలిపిగా ఏమేమిటో అనుకుంటూవుంటాం! అవి అన్నీ జన్మంతా గుర్తు చేసుకుంటా రేమిటే!" అంది రుబీ.

"అందరూ గుర్తుంచుకోరు. కొంత మంది మరుద్దామన్నా మరువలేరు. ఆ కొంద రిలో నేను వక దానిని" అంది మధుర.

ముత్తానికి స్నేహితు లెంత బ్రతిమాలినా మధుర వాళ్లు తెచ్చిన బహుమతులని తీసుకోలేదు. అందరూ వెళ్లాక భర్త అన్నాడు మధురతో.

"నువ్వు చాలా సెన్సిటివ్ అన్నమాట! నీతో చాలా జాగ్రత్తగా మాట్లాడాలి అన్నమాట!"

"సెన్సిటివ్ అని గొప్పగా చెప్పుకోవటం లేదు. నా మనసేమిటో నాకే తెలియదు. నాకు ముఖ్యమైన విషయాలూ, నాకు ఏమాత్రం సంబంధం లేని విషయాలూ, కూడా నా మనస్సుని పట్టి వేధిస్తో వుంటాయి. చిన్న ఉదాహరణ మీరు వింటే నేను ఎంత తెలివి తక్కువ దాన్నో మీకు తెలుస్తుంది. మా స్నేహితురాలి పెళ్ళిఅయింది. వాళ్ళది చాలా పెద్ద పేరడు. దాన్నిండా పందిరి వేసి దడులు కట్టి భోజనాలకి ఏర్పాటు చేసారు. వాళ్ళ మరుగుదొడ్డి చాలా దూరంగా చెట్లమాటున వుంది. ఆ మరుగు దొడ్డి గోడ కనపడు తోందని ఒక స్నేహితురాలు,

"బాబోయ్ నేను భోజనం చేయలేను. మరుగుదొడ్డి ఎదురుగా కనపడుతూంటే నేను ఎల్లా భోజనం చేస్తాను." అంటూ భోజనం చేయకుండా వెళ్ళిపోయింది కొన్ని రోజులకి ఆ అమ్మాయి పెళ్లి అయ్యింది. పెద్ద కళ్యాణమంటపం తీసుకున్నారు. పైన రెండు అంతస్థుల్లో పెద్ద పెద్ద హాలులు వున్నాయి. ఒక్కో హాలుకి ఆ చివర ఈ చివర బాత్‌రూం కంబైన్డ్ లెట్రిన్ వున్నాయి. ఆ హాలులోనే కళ్యాణం చేయటం, అక్కడే భోజనాలు చేయటం. నాకు చటుక్కున ఇదివరకు ఈ అమ్మాయి అన్న మాట జ్ఞాపకం వచ్చింది. పెళ్లి అయి భోజనాలూ అవీ అయ్యేక,

"ఏమే ఇందిరా! మన విమల పెళ్ళికి మరుగుదొడ్డి గోడ కనపడుతూందని భోజనం మానివేశావ్! ఇప్పుడు ఇటూ అటూ కూడా మరుగుదొడ్లు కనపడుతూంటే ఎల్లా చేశావే భోజనం! పెళ్లి అయినంత సేపూ క్లీనర్ వచ్చి లెట్రిన్ క్లీన్ చేస్తోనే వున్నాడు! అక్కడే మాకు కాఫీ ఫలహారాలు ఎల్లా పెట్టారే?" అన్నాను. ఇంత సూటిగా ముఖాన్న అడిగే సరికి బిక్క చూపులు చూస్తూ నించుంది. నాకు జాలి వేసింది.

"ఏమనుకోకు ఇందిరా! ఒకళ్ళని ఎప్పుడూ ఏ విషయంలోనూ అవహేళన చేయకూడదు. మనం ఒకరిని హేళనచేస్తే, హేళన చేయబడే పరిస్థితిలో మనం ఒకప్పుడు చిక్కుకోవచ్చును. నేటి మన భాగ్యం సంగతి చూసుకుని మురిసిపోకూడదు. రేపటి చింత ఎప్పుడూ మనస్సుకి పట్టించుకోవాలి. మన మనస్సు చేసే ఆత్మశోధనే మనలని మంచి మనుష్యులుగా నిలబెట్టుంది" అన్నాను.

ఒకళ్ళని అన్నప్పుడు వాళ్ళని అల్లా అన్నారు కదా. మీరే ఎందుకు ఇల్లా చేసేరేం? అని అడిగేయ బుద్ధి పుతుంది. నాకు! నేడు మనం ఒకమాట మీరు జారగానే సరికాదు. రేపు మనం ఆ మాటని గుర్తు పెట్టుకోవాలి అని నా అభిప్రాయం'' అంది మధుర.

“నీ అంతగా ఎవరు ఆలోచిస్తారు మధూ! ఒకళ్ళని హేళన చేయటం చాలా సులువు! మనం జాగ్రత్తగా ప్రవర్తించ కలిగినప్పుడే అందులోని లాభనష్టాలు మనకి తెలుస్తాయి. చాలా మందికి మాట్లాడేప్పుడు వాళ్ళేం మాట్లాడుతున్నారో తెలియకనే ఏదో మాట్లాడేస్తు వుంటారు'' అన్నాడు మూర్తి.

మధుర తనలో తను. 'నేను ఎక్కువగా ఆలోచిస్తానా? అల్లా ఆలోచించి ఇతర్లని మంచి మార్గాన్ని పెట్టగలనా! ఇతర్లని చీటికి మాటికి ప్రతీ ప్రవర్తనలోనూ తప్పు పట్టి ప్రయోజనం ఏమిటి? ఏమో అందర్ని సాధిస్తుంది. అనుకుంటారేమోనా! ఎవళ్ళూ కూడా వాళ్ల మాటల్లోని తప్పు ఎత్తి చూపకపోతే తమ వాక్కులో అపశృతి వుందని ఎట్లా తెలుసుకుంటారు? ఒకవేళ నేడు నా మీద కోపం తెచ్చుకున్నా రేపయినా, నా మాటల్లోని తీక్షణ వెనక గల నిజాయితీని గుర్తించకుండా వుంటారా!'' అనుకుంది.

“ఏమిటోయ్ పెద్ద రచయిత్రిలా పోజు పెట్టావ్! సినిమా ప్రోగ్రాం మాట మర్చిపోయేవా?'' అన్నాడు మూర్తి.

“అబ్బెబ్బె నేనా. మర్చిపోవటమా!'' అంటూ లేచింది మధుర.

★★★


నెల నెలా ఓ నవల
సీరియల్‌గా సాగే [illegible]ఘుమాల
'జ్యోతి సప్లిమెంట్'
తప్పక చదవండి!


# వెలుగుల పిలుపు

నిన్నటివరకూ నన్ను మరచి
నిబిడాంధకార మనోమందిరాలు
నిర్మించుకున్న వాళ్ళకి
నిర్మల దీప్తులందించడానికి
అరుదెంచాను.
సహస్రపత్రకుసుమంలా వికసించాను
అమావాస్య రాత్రిలో
సూర్యోదయాన్ని గుబాళిస్తున్నాను!

రండి రండి - అందరూ రండి!
గుండెల్లో విషాన్ని కడుగుతాను
బండల్లో లాలిత్యం నింపుతాను.
నిత్యసమస్యాబాధితులకు
చందనమద్దుతాను
నిన్న, నేడు, రేపుల సుత్తిదెబ్బలకు
అడ్డంగా, దూదిపింజలా నిలబడతాను
జలగల రక్తదాహాన్ని
ఈ వేళ కత్తిరిస్తాను
గలగల పూలవర్షాన్ని
ఈ నేల కురిపిస్తాను.

రెక్కలురాని పిల్లలకు చిక్కటి శీతాకాలంలో
నా అనురాగపక్షాలను రగ్గులుగా కప్పుతాను
ఆత్మసౌందర్యాలు కట్టుకున్న చీకటి బట్టల్ని
నా ఆత్మీయతతో విప్పుతాను
ఆశాకిరణాల జల్లులతో
అవనీతలాన్ని తడుపుతాను.

చిరుజీవితాల చిప్పు బుర్ర నుంచి
రవితేజాలు వెలిగిస్తాను
అతిమామూలు మస్తిష్కాల మతాబుగొట్టాలనుంచి
అసామాన్యప్రకాశాల నలరిస్తాను.

ఎదయెదకూ నడుమ
మదమెక్కిన యవనికలను
నా వెలుగుగదలతో హరిస్తాను
రండి రండి.
ఈ వేళ అందరికీ విందులు చేస్తాను.

—“రత్నాజీ”